
# లక్ష్యానికి అనుగుణంగా కష్టపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతే

ఎదులాపురం,అక్టోబర్7: లక్ష్యానికి అనుగుణంగా కష్టపడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతే అన్నారు. తెలంగాణ ఎకానమిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం టీటీడబ్ల్యూఆర్‌జేసీ కళాశాలలోని స్టార్ 50 సమావేశ మందిరంలో ఫ్రీ ఎకనామిక్స్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఆయా యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్లతో పాటు శిక్షణ సహాయ కలెక్టర్ ముఖ్యఅథితిగా హాజరయ్యారు. ముందుగా అథితులకు బ్యాండ్ మేళాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతీ అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతే మాట్లాడుతూ... గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేలా ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పించిందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. చదువుతో పాటు తమ సంస్కృతి సంప్రదాయాల గురించి తెలుసుకుంటూ ఉన్నంతంగా ఎదగాలన్నారు. ఆదిలాబాద్ లాంటి గిరిజన ప్రాంతంలో ఎకనామిక్స్‌కు సంబంధించిన సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీలో రిటైర్ట్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ ముత్యంరెడ్డి, డిన్ స్కూల్ ఆఫ్ ఎకనామిస్ ప్రొఫెసర్ రమణ మూర్తి, ట్రైబల్ కల్చరల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ డాక్టర్ శాస్త్రి, ప్రొఫెసర్లు గోపినాథ్ రెడ్డి, నరేంద్రబాబు, నాగేశ్వర్‌రావు, మల్లిక్, డాక్టర్ మెస్రం మనోహర్, ప్రిన్సిపల్ ఆత్రం భాస్కర్ తోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రొసీడింగ్ కాపీ అందజేత



పొసీడింగ్ కాపీని కుంటాల ప్రజా ప్రతినిధులకు అందజేస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

కుంటాల, అక్టోబర్, 7 : మండలంలోని అంబకంటిలో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి సీడీపీ నిధుల నుంచి రూ. 2.5 లక్షలు, జడ్పీ నిధుల నుంచి రూ. 2 లక్షల నిధులు మంజూరు చేశారని సర్పంచ్ ముజిగే ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే గ్రామంలోని శివాలయం నిర్మాణానికి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమం నిధుల నుంచి 2.5 లక్షలు ఇచ్చారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాయకులకు అందజేశారు. నిధుల మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, ఎంపీటీసీ సుధాకర్, ఉప సర్పంచ్ రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయికుమార్, బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## విజ్ఞానాన్ని అందించేందుకే కావేరి గ్రంథాలయం

నిర్మల్ టౌన్, అక్టోబర్ 7: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను కావేరి ఫౌండేషన్ ద్వారా సమకూర్చడంతో ఎంతో మంది ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందని కావేరి ఫౌండేషన్ చైర్మన్ అప్పాల చక్రధరి అన్నారు. శనివారం కావేరి గ్రంథాలయంలో చదివి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 13 మంది అభ్యర్థులను శాలువాతో సత్కరించి మెమోంట్‌లను అందించారు. ఇప్పటికే 30 మందికి పైగా ఈ విద్యా సంస్థల్లో చదివిన వారు ఉద్యోగాలు సాధించారని, అభ్యర్థులు కష్టపడి చదవడం వల్లనే సాధ్యమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు రాకేశ్, సాయి, శివ, ప్రకాశ్, ఉదయ్, సునీల్, కిరణ్, రమణ, గోపి, ఇమ్రాన్, నవీన్, రాజు, రాహుల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కావేరి గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలి

ముథోల్, అక్టోబర్, 7 : సమీకృత వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని డీఏవో అంజి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ముథోల్‌లోని రైతు వేదికలో సమీకృత సాగుప్రాజెక్టులో భాగంగా సాగు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఒకే పంట వేసుకోకుండా ఎకరాన ఒక పంట వేసుకున్నట్లయితే పెట్టుబడి తగ్గి ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. దీంతో పాటు చేపల చెరువు, తదితర వాటిని వేసుకోవాలన్నారు. దీనికి ఉపాధి హామీ ద్వారా సబ్సిడీ లభిస్తుందన్నారు. అనంతరం పాడి రైతుల కోసం విజయ డెయిరీ ఆధ్వర్యంలో పాల కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్, జీఎం ఇండస్ట్రీస్ నర్సింహారెడ్డి, విజయ డెయిరీ డీఎం మధుసూదన్‌రావు, ఏవో భాస్కర్, ఏఈవో ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కమలానంద భారతిస్వామి



అమ్మవారి ఆలయంలో కమలానంద భారతి స్వామి

బాసర, అక్టోబరు 7 : బాసర సరస్వతీ అమ్మవారిని శనివారం కమలానంద భారతి స్వామి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనను అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# వ్యాయామ చికిత్స.. మెరుగైన ఫలితాలు

- నిర్మల్ ప్రభుత్వ దవాఖానలో ఎల్డర్లీ కేర్ యూనిట్
- సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 7 : సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందుకుగాను వైద్య రంగానికి పెద్దపీట వేస్తోంది. ప్రైవేట్ దవాఖానలకు చికిత్స కోసం వెళ్తే రూ. వేలల్లో ఖర్చవుతోంది. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో జిల్లా వైద్యారోగ్య శాఖ పర్యవేక్షణలో నిర్మల్ ప్రభుత్వ దవాఖానలో ఎల్డర్లీ కేర్ యూనిట్ ఏర్పాటు చేయడంతో ఫలితాలు సాధిస్తోంది. ప్రస్తుత జీవన విధానంలో కండరాల, మెడ నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. పక్షవాతం, కీళ్ల నొప్పులు, స్పాండిలైటిస్, ప్రమాదాల్లో గాయాలై కోలుకున్న వారికి ఫిజియోథెరపీ చికిత్స తప్పనిసరి. అయితే వైద్యుల పర్యవేక్షణలో ఈ వ్యాయామలు చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే అందుబాటులో సేవలు అందించాలనే ఉద్దేశంతో దవాఖానలో ప్రత్యేకంగా ఎల్డర్లీ కేర్ యూనిట్ ఏర్పాటు చేశారు. నిత్యం 20 మంది వరకు ఔట్ పేషంట్ రోగులు సేవలు పొందుతున్నారు.

### ఎటువంటి వారికి వ్యాయామ చికిత్స సేవలు అవసరం

పక్షవాతం, కీళ్ల నొప్పులు, ప్రమాదాల్లో గాయపడి కోలుకున్నవారికి, కండరాల నొప్పులు, ఎదుగుదల లోపం, సర్వైకల్ స్పాండిలైటిస్, లంబార్ స్పాండిలైటిస్, బైపాస్ సర్జరీ, పార్కిన్సన్ డిసీజ్‌తో బాధపడుతున్న వారికి ఈ ఫిజియోథెరపీ చికిత్స తప్పనిసరిగా ఉంటుంది.

### నిర్మల్ యూనిట్‌లో అన్ని రకాల చికిత్సలు

నిర్మల్ దవాఖానలో ఏర్పాటు చేసిన ఎల్డర్లీ కేర్ యూనిట్‌లో అన్ని రకాల చికిత్సలు లభిస్తున్నాయి. ఫిజియోథెరపీ విభాగంలో మాన్యువల్ థెరపీ, ఎలక్ట్రో థెరపీ, ఎక్సర్‌సైజ్ థెరపీ విధానంలో చికిత్స అందించేందుకు అన్ని రకాల యంత్రాలు, పరికరాలు ఉన్నాయి.



రోగికి వ్యాయామ చికిత్స చేయిస్తున్న వైద్యురాలు

### రోగులకు మెరుగైన చికిత్స అందిస్తున్నాం



పక్షపాతం, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఫిజియోథెరపీ చికిత్స అవసరం ఉన్న వారికి మెరుగైన చికిత్సలు ఉచితంగా అందిస్తున్నాం. నిత్యం యూనిట్‌కు 20 మంది వరకు రోగులు వస్తున్నారు. యూనిట్‌లో ఫిజియోథెరపీ చికిత్స అందించేందుకు అన్ని రకాల యంత్ర పరికరాలు ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూనిట్‌లో ఉచిత సేవలు సద్వినియోగం చేసుకోవాలి.

**-ప్రబంధ, ఫిజియోథెరపిస్ట్, నిర్మల్ యూనిట్**

# పబ్లిక్ రీడింగ్ రూమ్ ప్రారంభం



పాఠకులతో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థల చైర్మన్ రాజేందర్

కుంటాల, అక్టోబర్, 7 : మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ శాఖ ఏర్పాటు చేసిన పబ్లిక్ రీడింగ్ రూంను గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ శనివారం ప్రారంభించారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ప్రజలకు, ముఖ్యంగా ప్రభుత్వ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎం తో ఉపయోగకరంగా ఉంటుదన్నారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమై కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన గీత్‌కుమార్‌ను ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాం, వైస్ ఎంపీపీ మౌనిక నవీన్, సర్పంచ్ సమత, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం. పంచాయతీ సెక్రటరీ రాజబాపు, లైబ్రేరియన్ రాజు, పాఠకులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ బియ్యానికి వేలం

నిర్మల్ టౌన్, అక్టోబర్ 7: నిర్మల్ జిల్లాలో పట్టుకున్న రేషన్ బియ్యానికి ఈనెల 21న వేలం పాట నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో జిల్లా పౌర సరఫ రాలశాఖ ఆధ్వర్యంలో సరఫరా చేసే బియ్యం రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్న వాటికి టెండర్ల ద్వారా వేలం వేయనున్నట్లు తెలిపారు. నిర్మల్‌లో 1.9, భైంసాలో 18.717, ముథోల్‌లో 7.500, ఖానాపూర్‌లో 0.65 క్వింటాళ్లు మొత్తం 136 క్వింటాళ్ల బియ్యానికి వేలంపాట నిర్వహిస్తామన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 21న కలెక్టర్ కార్యాలయానికి రావాలన్నారు. రూ. 50వేల దరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్
- ఎన్నికల నిర్వహణ విధులపై అధికారులకు దిశానిర్దేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్

ఎదులాపురం,అక్టోబర్7: రానున్న అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీవోలతో కలిసి సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ విధులపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించేందకు అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ఎన్నికల కోడ్‌అమలై తిరిగి ముగిసిపోయే వరకు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను గుర్తించి క్షుణ్ణంగా చదవి ,అవగాహన కలిగి ఉండాలని అధికారులను సూచించారు. ఎన్నికల కోడ్ అమలైన 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కార్పొరేషన్ల, పబ్లిక్‌పార్కులు ,బస్‌రైల్వే స్టేషన్, పట్టణ , మండల గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర,రాష్ట్ర రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, పోస్టర్స్, హోర్డింగ్స్, వాల్ పెయింటింగ్స్ తొలగించాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అధికారులు సంబంధిత సిబ్బందికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. విధులపై నిర్లక్ష్యం వహించిన వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో సరిహద్దుల్లోని చెక్ పోస్టుల్లో 24 గంటల పాటు పర్యవేక్షణ చేపట్టేందుకు సిబ్బందిని నియమించామని , పోలీస్ ,ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అక్రమంగా మద్యం, నగదు, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు తరలించకుండా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్‌బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్లు ఖుష్బుగుప్తా, శ్యామలాదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్‌మోహాతో, ఇన్‌చార్జి డీఆర్వో రమేశ్ రాథోడ్, ఆర్డీవో స్రవంతి, పోలీసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.